2. ఫరోకు నేనింక దాసుడను కాను
పరమకానానుకు హక్కుదారుడను ॥నాసంక॥

3. మారాను మధురముగ మార్చినాకు
బండను పగులగొట్టి దాహం దీర్చెను ॥నా సంక॥

4. మనోహరముగ నున్న కానాన్ రాజ్యమే
అదే నాకు స్థిరమైన అవకాశము ॥నా సంక॥

5. ఆనందమే పరమానందమే
కానాన్ జీవితము నాకు ఆనందమే ॥నా సంక॥

6. అరణ్యజీవితమున యేసు నాయకుడు
ప్రతిదినం నూతనమన్నా ఆయన యిస్తాడు ॥నాసంక॥

7. నా బలము నా ఆశ్రయము
నా రక్షణ యేసయ్య – హల్లెలూయా ॥నా సంక॥

669

పు॥ నీ చేతితో నన్ను పట్టుకో – నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పిచేతిలో శిలను నేను – అనుక్షణము నన్ను చెక్కుము

1. అంధకార లోయలోన – సంచరించిన భయము లేదు
నీ వాక్యమ శక్తిగలది – నాత్రోవకు నిత్యవెలుగు ॥నీ॥

2. ఘోరపాపిని నేను తండ్రి – పాప యూబిలో పడియుంటిని
లేవనెత్తుము శుద్ధిచేయుము – పొందనిమ్ము నీదు ప్రేమను ॥నీ॥

3. ఈ భువిలో రాజు నీవే – నా హృదిలో శాంతినీవే
కుమ్మరించుము నీదు ఆత్మను – జీవితాంతము సేవచేసెదన్ ॥నీ॥

670

పు॥ నే యేసుని వెంబడింతునని – నేడేగా నిశ్చయించితిని – నే వెను
దిరుగన్ – వెనుకాడన్ – నేడేసుడు పిల్చిన సుదినం ॥నే యే॥

1. నా ముందు శిలువ – నావెనుక లోకాశల్ – నాదే దారి – నా
మనస్సులో ప్రభు – నా చుట్టు విరోధుల్ నావారెవరు– నా
యేసుని మించిన మిత్రుల్ – నాకిలలో గానిపించరని ॥నే యే॥

2. కరువులైనను – కలతలైనను కలసిరాని
కలిమిలేములు – కలవరంబులు కలిగిననూ
కదలనింకా కష్టములైనా – వదలను నాదు నిశ్చయము ॥నే యే॥

3. శ్రమయనను బాధలైనను – హింసయైన
వస్త్రహీనత – ఉపద్రవములు ఖడ్గములైన
నా యేసుని ప్రేమనుండినను – యెడబాపెటివారెవరు ॥నే యేసు॥

671

1. పరమజీవము నాకు నివ్వ – తిరిగి లేచెను నాతో నుండ
నిరంతరము నన్ను నడిపించును – మరల వచ్చి యేసు కొని పోవును ॥యేసు॥

పు॥ యేసు చాలును – యేసు చాలును
యే సమయమైన యే స్థితికైన
నా జీవితములో యేసు చాలును

2. సాతాను శోధనలధికమైన – సొమ్మసిల్లక సాగి వెళ్ళెదను
లోకము శరీరము లాగినను – లోబడక నేను వెళ్ళెదను ॥యేసు॥

3. పచ్చిక బయలులో పరుండజేయున్ – శాంతి జలము చెంత
నడిపించును – అనిశము ప్రాణము తృప్తిపరచున్ – మరణ
లోయలో నన్ను కాపాడును ॥యేసు॥

4. నరులెల్లరు నన్ను విడిచినను – శరీరము కుళ్లి కృశించినను
హరించినన్ నా ఐశ్వర్యము – విరోధివలె నన్ను విడచినను ॥యేసు॥

672

పు॥ పాడెద దేవ – నీ కృపలన్ – నూతన గీతములన్
స్తోత్రము చెల్లింతున్ (2) ఆ..ఆ..ఆ...(2)

1. భూమి పునాదులు వేయకముందే యేసులో చేసితివి
ప్రేమ పునాదులు వేసితివి దీనుని బ్రోచితివి
ఈ దీనుని బ్రోచితివి ॥పా॥